# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 22.05.2025 | 24 క్యారెట్లు 89,787.00 | కిలో వెండి 1,07,787.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:201

www.vishalabharati.com





## మావోయిస్టు రథసారథి

# కేశవరావు మృతి

## మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ



### ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 27మంది హతం

- నంబాల కేశవరావుపై రూ.1.5కోట్ల రివార్డు
- జిల్లా కమిటీ నుంచి కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఎదిగిన నంబాల కేశవరావు
- మావోయిస్టు పార్టీలో గంగన్న, బసవరాజుగా పిలుపు
- సాయుధ పోరాటమే ఊపిరిగా 45ఏళ్లు అజ్ఞాత జీవితం
- గణపతి రాజీనామా అనంతరం కేంద్ర ప్రధానకార్యదర్శి బాధ్యతలు
- ఎల్‌టీటీఈలో కేశవరావు కొన్నాళ్ళు శిక్షణ
- గెరిల్లా, సాంకేతిక వ్యూహాల్లో దిట్ట
- చంద్రబాబు అలిపిరి అటాక్ సూత్రధారి
- కాంగ్రెస్ నాయకత్వంపై మెరుపు దాడి
- మిలటరీ ఆపరేషన్స్ మాస్టర్ మైండ్ 'నంబాల'
- నక్సలైట్ ఉద్యమానికి ఆయనొక మూలస్తంభం

*ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.*

*నారాయణపూర్-బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవుల్లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, నంబాళ్ల కేశవరావు సహా 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రధాన కార్యదర్శి స్థాయి నేత ఎన్‌కౌంటర్‌లో మరణించడం 30 ఏళ్లలో తొలిసారని కేంద్రం హోంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మాధ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ DRG బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు తారసపడి కాల్పులు జరపడం వల్ల భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎన్ కౌంటర్ లో 28 మంది మవోయిస్టులు మరణించినట్టు అధికారిక వర్గాలు తెలిపాయి.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఈ ఎదురు కాల్పుల్లో పోలీసు సహాయకుడు ఒకరు మృతి చెందినట్లు చత్తీస్గఢ్ హోంమంత్రి విజయ్ వర్మ తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన జవానుకు ప్రాణాపాయం లేదని వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతున్నట్టు సమచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**నంబాల కేశవరావుపై రూ.1.5కోట్ల రివార్డు**

ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాధ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టినట్టు

..మిగతా 2 లో

### సాయుధ పోరాటమే ఊపిరిగా సాగిన నంబాల

2 లో

### చంద్రబాబు అలిపిరిలో అటాక్ సూత్రధారి

మిలటరీ ఆపరేషన్స్ మాస్టర్ మైండ్ 'నంబాల'

2 లో



## తెలంగాణలో భారీ వర్షాలు

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- మార్కెట్లలో ధాన్యం తడవకుండా తగిన చర్యలు
- కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపాలి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన సూచించారు. మార్కెట్లలో ధాన్యం తడవకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. కాగా ద్రోణి,

..మిగతా 6 లో

## కాళేశ్వరం విచారణకు హాజరువుతా

- కానీ ఇంత వరకు నాకు నోటీసులు రాలేదు
- నోటీసులు అందిన అనంతరం పార్టీలో చర్చిస్తా
- అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా పనిచేస్తా
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



3 లో



## ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు లేదు

- వక్ఫ్ ఇస్లాంలో భాగం కాదు
- వక్ఫ్ బోర్డులు లౌకిక విధులను మాత్రమే నిర్వహిస్తాయి
- దానధర్మాలు ప్రతి మతంలో భాగం.
- హిందువులకు దానధర్మాలు అనే వ్యవస్థ ఉంది
- ప్రభుత్వానికి చెందిన ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని కాపాడుకోగలదు
- సుప్రీంకోర్టు తీర్పు

2 లో

## నోటీసులను ఎదుర్కొంటాం

- న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉంది
- కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి నాటకంలో భాగంగానే నోటీసులు
- ప్రజాపాలన కాస్తా కమీషన్ల పాలనగా మారింది
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

చట్టాలు, న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందని, నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. నల్గొండలో ఓ వివాహ వేడుకలో పాల్గొన్న కేటీఆర్ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై స్పందించారు. కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి నాటకంలో భాగంగానే



..మిగతా 2 లో

## మరో రెండున్నరేళ్లలో చంద్రయాన్ 4

- ఇస్రో గగన్‌యాన్‌పై కూడా పని చేస్తోంది
- ఇస్రో వద్ద 56 కార్యాచరణ ఉపగ్రహాలు
- ప్రస్తుతం చంద్రయాన్-4, చంద్రయాన్-5 పై ఇస్రో పని చేస్తున్నాం
- ఇస్రో చైర్మన్ డా.నారాయణన్

2 లో



## దేశానికే వన్నె తెచ్చిన

# మహనేత రాజీవ్ గాంధీ

- సరళీకృత విధానాలతో బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం
- పాక్‌కి బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు.
- ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ
- దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం
- దేశ భద్రతకు తాము కట్టుబడి పని చేస్తాం
- చేతగానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకే రాహుల్ గాంధీపై కిషన్ రెడ్డి విమర్శలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తాము బయటకు వచ్చి కేంద్రానికి అండగా ఉన్నామని ప్రకటించి.. మద్దతు తెలిపామని ఆయన గుర్తు చేశారు. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి ఇవాళ రాహుల్ గాంధీ గారిని విమర్శిస్తున్నారంటూ కిషన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే రాహుల్ గాంధీపై

..మిగతా 2 లో

## సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీస్

- గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని చేయడాన్ని తప్పుబట్టిన అధిష్టానం
- ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి
- కానీ బహిరంగంగా మాట్లాడొద్దు .. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలి

6 లో



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
22.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# మరో రెండున్నరేళ్లలో చంద్రయాన్ 4 ప్రయోగం

- ఇస్రో గగన్‌యాన్‌పై కూడా పని చేస్తోంది
- ఇస్రో వద్ద 56 కార్యాచరణ ఉపగ్రహాలు
- ప్రస్తుతం చంద్రయాన్-4, చంద్రయాన్-5 పై ఇస్రో పని చేస్తున్నాం
- ఇస్రో చైర్మన్ డా.నారాయణన్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రస్తుతం చంద్రయాన్4, చంద్రయాన్5, గగన్యాన్పై పని చేస్తోంది. మరో రెండున్నరేళ్లలో చంద్రయాన్4 ప్రయోగం చేపట్టనుంది. ఈ మేరకు ఇస్రో చైర్మన్ డా.నారాయణన్ ప్రకటించారు. ఒడిశాలోని భువనేశ్వర్ CTTCలో వర్క్‌షాప్‌లను సందర్శించిన ఆయన, ఇస్రో భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి పలు కీలక విషయాలను వెల్లడించారు.

ప్రస్తుతం ఒడిశా పర్యటనలో ఉన్న ఇస్రో చైర్మన్, భువనేశ్వర్‌లోని సెంట్రల్ టూల్‌రూమ్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (CTTC)ను బుధవారం సందర్శించారు. ప్రస్తుతం ఇస్రో వద్ద 56 కార్యాచరణ ఉపగ్రహాలు ఉన్నాయని తెలిపారు. వాటిలో చాలా వరకు దేశ భద్రత కోసం ఉపయోగిస్తామని చెప్పారు. సరిహద్దు భద్రతతో పాటు ఆహార భద్రత, నీటి భద్రత, టెలివిద్య, వాతావరణంపై ఇస్రో పనిచేస్తోందని వెల్లడించారు. "ప్రస్తుతం చంద్రయాన్4, చంద్రయాన్5 పై ఇస్రో పని చేస్తోంది. చంద్రయాన్4 నమూనా సేకరణ మిషన్ రెడీ అవుతుంది. మొదటిసారిగా ఆ మిషన్ చంద్రుని నుంచి నమూనాలను సేకరించి దేశానికి తిరిగి వస్తుంది. ఆ తర్వాత చంద్రయాన్5ను జపాన్తో కలిసి ప్రయోగిస్తుంది ఇస్రో. చంద్రయాన్3 ల్యాండర్ బరువు 1600 కిలోలు, రోవర్ బరువు 25 కిలోలు. చంద్రయాన్5 ల్యాండర్ బరువు 6400 కిలోలు, రోవర్ బరువు 350 కిలోలు. చంద్రయాన్3 జీవితకాలం 14 రోజులు, చంద్రయాన్5 జీవితకాలం 100 రోజులు ఉంటుంది" అని వి.నారాయణన్ తెలిపారు. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో చంద్రయాన్4 ప్రయోగం ఉండనుందని నారాయణన్ చెప్పారు. ఇస్రో గగన్‌యాన్‌పై కూడా పని చేస్తోందని అన్నారు. మొదటి అన్‌క్రూడ్ మిషన్ ఈ సంవత్సరం ఉంటుందని, ఆ తర్వాత 2027 మొదటి త్రైమాసికంలో మరో రెండు సిబ్బందితో కూడిన మిషన్లు అంతరిక్షానికి వెళ్తాయని చెప్పారు. నాసాతో భాగస్వామ్యంలో రెండు మిషన్లు ఉంటాయని చెప్పారు. ఇస్రో అంతరిక్షంలో తన సొంత అంతరిక్ష కేంద్రాన్ని అభివృద్ధి చేస్తోందని వెల్లడించారు. అంతరిక్ష కేంద్రం బరువు 52 టన్నులు ఉంటుందని చెప్పారు. భారతీయ అంతరిక్ష కేంద్రం 2028లో స్థాపిస్తామని పేర్కొన్నారు.

# నోటీసులను ఎదుర్కొంటాం

తరువాయి భాగం: కేసీఆర్కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ప్రజా సమస్యలు గాలికొదిలేసి ఇలాంటి పనులు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కాస్తా కమీషన్ల పాలనగా మారిందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలపై పలు విమర్శలు గుప్పించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలి రేపటితో మూడు నెలలు పూర్తవుతుందన్నారు. సొరంగంలోంచి శవాలను కనీసం తీసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ విమర్శించారు. కనీసం పనుల విషయంలో ఏం జరిగిందో చెప్పే పరిస్థితి కూడా లేదన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటి వరకు ఎందుకు కూలిపోయిందనే దానిపై ఎలాంటి ఎంక్వైరీ లేదని కేటీఆర్ మండిపడ్డారు. పెద్దవాగు ప్రాజెక్టు రెండు సార్లు కొట్టుకుపోయినప్పటికీ దానిపై చర్యలు లేవని ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీలు కలిపి వండుతున్న వంటకమేదైతే ఉందో కాళేశ్వరాన్ని ఒక విఫల ప్రయత్నంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారని విమర్శించారు. కమీషన్లు, కమిటీల పేరిట ఆరు గ్యారంటీలు, హామీలను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. తులం బంగారం ఎప్పుడిస్తావని ఆడబిడ్డల తల్లిదండ్రులు సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతున్నారని కేటీఆర్ అన్నారు

# మావోయిస్టు రథసారథి కేశవరావు మృతి

తరువాయి భాగం

తెలుస్తోంది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. గణపతి రాజీనామాతో పార్టీకి సుప్రీం కమాండర్ బాధ్యతలను నంబాల కేశవరావు నిర్వహించారు. నంబాల కేశవరావు స్వస్థలం శ్రీకాకుళం జిల్లా జియ్యన్నపేట. తూర్పు గోదావరి, విశాఖలో మావోయిస్టు పార్టీలో పనిచేశారు. పీపుల్స్‌వార్ వ్యవస్థాపకుల్లో నంబాల కేశవరావు ఒకరు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధిపతిగా నంబాల కేశవరావు పనిచేశారు.

**మాస్టర్ మైండ్ నాంబాల కేశవరావు**


వరంగల్ ఆర్ఈసీలో నంబాల కేశవరావు ఇంజినీరింగ్ చదివారు. ఆయన తండ్రి ఉపాధ్యాయుడు. 1984లో ఎంటెక్ చదువుతూ పీపుల్స్ వార్ సిద్ధాంతల పట్ల నంబాల కేశవరావు ఆకర్షితులయ్యారు. గెరిల్లా యుద్ధం, ఐఈడీ పేలుడు పదార్థాల వినియోగంలో మావోయిస్టు పార్టీకి మూలస్తంభంగా ఉన్నారు. 1987లో బస్తర్ అడవుల్లో మాజీ ఎల్టీటీఈ, మాజీ సైనికుల వద్ద శిక్షణ తీసుకున్నారు. 2018 నవంబర్‌లో గణపతి రాజీనామా తర్వాత మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంబాల బాధ్యతలు చేపట్టారు. 2010లో ఛత్తీస్‌గఢ్‌లో 76 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల మృతి ఘటనకు నంబాల కేశవరాలు సూత్రధారిగా ఉన్నారు.పోలీసుల ఎన్కౌంటర్లో సీపీఐమావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ్ రావు చనిపోయినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ మేరక ఎక్స్లో పోస్ట్ చేశారు. నక్సలిజంపై భారత్ చేస్తున్న మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి స్థాయి నాయకుడిని భద్రతా దళాలు అంతం చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు

# చంద్రబాబు అలిపిరిలో అటాక్ సూత్రధారి

- మిలటరీ ఆపరేషన్స్ మాస్టర్ మైండ్ 'నంబాల' -

విశాలభారతి, స్టేట్ బ్యూరో:





గెరిల్లా యుద్ధం, కొత్త రకాల ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌ల (IEDs) వాడకం, బలమైన సైనిక వ్యూహాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం, టార్గెట్ను పూర్తి చేయడంతో పాటు చాకచక్యంగా తప్పించుకోవడంలో మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాల కేశవరావు దిట్ట. మిలిటరీ తరహా దాడులకు వ్యూహరచన చేయటంలో నక్సలైట్ ఉద్యమానికి ఆయనొక మూలస్తంభం. అలిపిరిలో చంద్రబాబుపై, దంతేవాడలో సీఆర్పీఎఫ్ జవాన్లపైనే కాకుండా ఛత్తీస్‌గఢ్ , మహారాష్ట్ర, ఒడిశాలో జరిగిన దాదాపు అన్ని ప్రధాన మావోయిస్టు దాడుల వెనుక మాస్టర్ మైండ్ నంబాల.మావోయిస్టు పార్టీ కార్యదర్శి నంబాళ్ల కేశవరావుకు మిలిటరీ దాడుల వ్యూహకర్తగా పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో ఆయన సిద్ధహస్తుడు. మిలిటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడంలో ఆయన అందెవేసిన చేయిగా గుర్తింపు పొందారు. దశాబ్దకాలంపాటు కేంద్ర మిలిటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేసిన ఆయన గణపతి తర్వాత మావోయిస్టు పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల అమల్లో కఠినంగా వ్యవహరించేవారనే పేరుంది. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు, ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మేవారు. వ్యూహాత్మక దాడుల్లో దూకుడుగా ఉండే నంబాల బుధవారం ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్కౌంటర్లో మరణించడం వేళ ఆయన ఆధ్వర్యంలో మావోయిస్టులు చేసిన కొన్ని మెరికల్లాంటి దాడుల గురించి తెలుసుకుందాం.2003 అక్టోబరులో అలిపిరిలో నాటి సీఎం చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో నంబాల కేశవరావు ప్రధాన సూత్రధారిగా ఉన్నారు. చంద్రబాబు తిరుమల బ్రహ్మోత్సవాలకు హాజరయ్యేందుకు బయల్దేరారు. ఈ క్రమంలో అలిపిరి దగ్గర మందుపాతర పేల్చడంతో చంద్రబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ జరిపి అప్పటి పీపుల్స్‌వార్ అగ్రనేతలు సహా 33 మందిపై కేసు నమోదు చేసి ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో కొందరు నిర్దోషులుగా బయటకు రాగా మరికొందరికి శిక్ష పడింది. ఆంధ్రప్రదేశ్‌లోని అరకులో తెలుగుదేశం నాయకుడు కిడారి సర్వేశ్వరరావు హత్యకు నంబాలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. 2010లో దంతేవాడలో జరిగిన మావోయిస్టు దాడిలో 74 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించారు. గస్తీకి వెళ్లి తిరిగి వస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు 2కొండల మధ్యకు వచ్చాక మావోయిస్టులు మెరుపుదాడి చేశారు. పారిపోయే అవకాశం కూడా లేకుండా నంబాల దాడికి వ్యూహ రచన చేశారు చేశారు.2013 మే 25న జగదల్‌పూర్ జిల్లాలోని జీరామ్ ఘాటి వద్ద మావోయిస్టులు జరిపిన దాడిలో 27 మంది మరణించారు. ఈ దాడిలో మాజీ ఎంపీ మహేంద్ర కర్మ, కేంద్ర మాజీ మంత్రి వీసీ శుక్లా, మాజీ ఎమ్మెల్యే ఉదయ్ ముదలియార్, అప్పటి పీసీసీ అధ్యక్షుడు నందకుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేష్ సహా రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం మృతి చెందింది. ఈ దాడి వెనుక ప్రధాన సూత్రదారి నంబాలగా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.ఈ తరహా ఘటనల సమయంలో నంబాల కేశవరావు తన పేరును ప్రకాష్ అలియాస్ కృష్ణ అలియాస్ దారపు నరసింహారెడ్డి వంటి మారు పేర్లతో కార్యకలాపాలు సాగించినట్లు సమాచారం.

# సాయుధ పోరాటమే ఊపిరిగా సాగిన నంబాల

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



ఆర్ఎస్‌యూ భావజాలాలకు ఇష్టపడి.. ఆ తరువాత సీపీఐఎంఎల్‌లో చేరి.. మావోయిస్టు పార్టీలో కమాండర్ ఇన్ ఛీఫ్‌గా ఎదిగిన నంబాల కేశవరావు(71) అలియాస్ గంగన్న, బసవరాజు సుమారు ఐదు దశాబ్దాలు ఉద్యమాలకే అంకితమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ అడవుల్లో మావోయిస్టు రథసారధి కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడంతో కోటబొమ్మాళి మండలంలో ఆయన స్వగ్రామమైన జీయన్నపేట మూగబోయింది. సిక్కోలులో పుట్టిన ఆయన.. మావోయిస్టు ఉద్యమనేతగా ఎదిగారు. నౌపడా ఆర్ఎస్ఎట్ తలగాం హైస్కూల్‌లో ఎనిమిది, తొమ్మిది, పది తరగతులు చదివారు. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తిచేశారు. అనంతరం ఇంజనీరింగ్ కోసం వరంగల్‌లోని ఆర్ఈసీలో చేరారు. ఎంటెక్ కూడా కొంతకాలం అక్కడే చదువుకున్నారు. అదేసమయంలో 1980లో అక్కడ మెస్‌లో జరిగిన ఓ గొడవలో ఒకరు చనిపోయారు. కేశవరావు అప్పటికే ఆర్ఎస్‌యూ భావజాలాలను అందుకున్నారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి.. నక్సల్‌బరి ఉద్యమంలో చేరారు. అదే ఏడాది జీయన్నపేటలో తన మిరప పొలానికి నూతిలోని నీరు తోడుతుండగా.. మెస్‌లో జరిగిన హత్య కేసుకు సంబంధించి పోలీసులు రాగా, సమీప కొండల్లోకి కేశవరావు పారిపోయారు. కొద్దిరోజుల తర్వాత చింతపల్లి అడవుల్లో పోలీసులకు చిక్కగా ఆయనను విశాఖ సెంట్రల్‌జైల్‌కు తరలించారు. ఆ సమయంలో కామ్రేడ్ చౌదరి తేజేశ్వరరావుతో కలిసి ఆయన జైల్‌లో గడిపాడు. ఓ న్యాయవాది సహాయంతో బెయిల్‌పై బయటకు వచ్చిన కేశవరావు.. ఆ తరువాత నుంచి ఇంటి ముఖం చూడలేదు. సాయుధ పోరాటమే ఊపిరిగా సుమారు 45ఏళ్లు అజ్ఞాత జీవనాన్ని గడిపారు.

**రూ.1.50కోట్ల రివార్డు..**

కేశవరావు.. అలియాస్ గంగన్నగా, రాష్ట్ర కమిటీ సభ్యుడైన తరువాత బసవరాజుగా మావోయిస్టు పార్టీలో పిలవబడి ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించాడు. మొదటిగా సీపీఐఎంఎల్‌లో తూర్పుగోదావరి జిల్లా సభ్యుడిగా, రాష్ట్రకమిటీ సభ్యుడిగా, ఆ తరువాత మావోయిస్టు పార్టీలో కేంద్రకమిటీ సభ్యుడిగా ఎదిగాడు. 2018లో అప్పటి మావోయిస్టు కేంద్ర ప్రధానకార్యదర్శి లక్ష్మణరావు అనారోగ్యంతో రాజీనామా చేశారు. అనంతరం మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా కేశవరావు బాధ్యతలు స్వీకరించారు. కేశవరావు కొన్నాళ్లు ఎల్‌టీటీఈలో కూడా శిక్షణ పొందాడు. గెరిల్లా, మిలటరీ సాంకేతిక వ్యూహాల్లో దిట్ట. అనేక దాడుల్లో పాలుపంచుకున్నారు. అందుకే కేశవరావు తలకు మొదట రూ.10లక్షలతో రివార్డు ప్రారంభమై చివరికి కోటిన్నర రూపాయల వరకు చేరింది.

**ఉపాధ్యాయ కుటుంబంలో పుట్టి..**

జీయన్నపేటకు చెందిన వాసుదేవరావు, భారతమ్మ దంపతులకు 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. తల్లి భారతమ్మ గృహిణి. ఈయనకు ఇద్దరు సోదరులు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. పెద్దన్నయ్య ఢిల్లేశ్వరరావు, తమ్ముడు రాంప్రసాద్ విశాఖలో ఉంటున్నారు. ఒక సోదరి హనుమంతు ఉష విజయవాడలో ఉండగా.. మరో సోదరి జలజాక్షి మెళియాపుట్టి మండలం శేఖరాపురంలో నివసిస్తోంది. ఇంకో సోదరి సత్యవతి హైదరాబాద్‌లో ఉంటున్నారు. విశాఖ సెంట్రల్‌జైల్‌లో కేశవరావు ఉన్న సమయంలో తండ్రి వాసుదేవరావు అప్పుడప్పుడూ వెళ్లి కలుస్తూండేవారు. ఉద్యమాల్లో చేరిన తర్వాత కేశవరావు స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. కేశవరావుకు సంబంధించి ఇంట్లో ఉన్న ఫొటోలు అన్నీ కాల్చేయడంతో ఆయన ఆచూకీ పెద్దగా గుర్తించలేకపోయారు. కేశవరావు చదువుకుంటున్న రోజుల్లో గల ఒక ఫొటోను ఇన్నాళ్లు పోలీసులు అలియాస్ గంగన్న, బసవరాజుగా చూపించారు. గత ఏడాది అక్టోబరు 10న ఛత్తీస్‌గఢ్ పరిధి అబూజ్‌మడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేశవరావు మృతి చెందాడని ప్రచారం జరిగింది. అయితే దీన్ని పోలీసులు, మావోయిస్టులు ఎవరూ ధ్రువీకరించలేదు. ఈసారి నారాయణపూర్ జిల్లా అడవుల్లో ఎన్‌కౌంటర్‌లో కేశవరావు మృతి చెందాడని తెలవడంతో జీయన్నపేటలో విషాదఛాయలు కనిపించాయి. వాస్తవానికి కేశవరావు మావోయిస్టు చీఫ్‌గా వ్యవహరిస్తుండడం వలన మూడంచెల భద్రత ఉంటుంది. తొలి అంచెలో పీఎల్‌జీఏ సెక్యూరిటీ, రెండో అంచెలో సీ6 యూనిట్ , మూడో దశలో రెగ్యులర్ దళాలు రక్షణగా ఉంటాయి. మొత్తంగా కేశవరావు మృతి వారి కుటుంబ సభ్యుల్ని అడిగితే తమకేమీ సమాచారం లేదంటున్నారు. ఆ గ్రామస్థులు కొందర్ని ప్రశ్నిస్తే టీవీల్లో చూడడం, పేపర్లలో చదవడం తప్ప ఆయన గురించి తమకేమీ తెలియదంటున్నారు.



దేశానికే వన్నె తెచ్చిన
# మహానేత రాజీవ్ గాంధీ

తరువాయి భాగం

కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారని గుర్తు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు.. రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబంతోపాటు కాంగ్రెస్ పార్టీదని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతామని.. అది తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు తాము కట్టుబడి పని చేస్తామన్నారు. ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని ఆయన అభివర్ణించారు. సరళీకృత ఆర్థిక విధానాలతో బలమైన ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని రాజీవ్ గాంధీ నిలబెట్టారన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని వివరించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ ఒక్కరు ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకున్నారన్నారు. తీవ్రవాదుల ముసుగులో దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారని ఆయన సోదాహరణగా వివరించారు. తమ దేశాన్ని తామే రక్షించుకోగలుగుతామని.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరమ్మ ఆనాడే స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంలో ప్రధాని మోదీ వెనకడుగు వేశారన్నారు. అమెరికా దేశాధ్యక్షుడు ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు

# ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు లేదు

- వక్ఫ్ ఇస్లాంలో భాగం కాదు
- వక్ఫ్ బోర్డులు లౌకిక విధులను మాత్రమే నిర్వహిస్తాయి
- దానధర్మాలు ప్రతి మతంలో భాగం.
- హిందువులకు దానధర్మాలు అనే వ్యవస్థ ఉంది
- ప్రభుత్వానికి చెందిన ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని కాపాడుకోగలదు
- సుప్రీంకోర్టు తీర్పు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:



వక్ఫ్ అనేది దాతృత్వం తప్ప మరొకటి కాదని, అది ఇస్లాంలో ముఖ్యమైన భాగం కాదని కేంద్ర ప్రభుత్వం బుధవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. వక్ఫ్ బోర్డులు లౌకిక విధులను మాత్రమే నిర్వహిస్తాయని చెప్పింది. వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం విచారణ చేపట్టగా, కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. వక్ఫ్ అనేది ఇస్లామిక్ భావన. కానీ అది ఇస్లాంలో ముఖ్యమైన భాగం కాదు. వక్ఫ్ అనేది దాతృత్వం తప్ప మరొకటి కాదు. దానధర్మాలు ప్రతి మతంలో భాగం. హిందువులకు దానధర్మాలు అనే వ్యవస్థ ఉంది. సిక్కులు కూడా దానిని కలిగి ఉన్నారు. ప్రభుత్వ భూమిపై ఎవరికీ హక్కు లేదు. ప్రభుత్వానికి చెందిన ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటిస్తే ప్రభుత్వం ఆ ఆస్తిని కాపాడుకోగలదని సుప్రీంకోర్టు తీర్పు చెబుతోంది" అని తుషార్ మెహతా వ్యాఖ్యానించారు. ఉపశమన ఉత్తర్వులకు సంబంధించి ముందుగా నిర్ణయించిన మూడు అంశాలకే పరిమితమై విచారణ జరగాలని మరోసారి సుప్రీంను మెహతా కోరారు. బ్రిటిష్, వరుస భారత ప్రభుత్వాలు పరిష్కరించలేని సమస్యలను తాజా వక్ఫ్ చట్ట సవరణలు పరిష్కరించాయని తెలిపారు. "1923 నుంచి ఉన్న ముప్పును మేం నిర్మూలిస్తున్నాం. ప్రతి వాటాదారుడి వాదనలు విన్నాం. కొంతమంది పిటిషనర్లు మొత్తం ముస్లిం సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకోలేరు. మాకు 96 లక్షల ప్రాతినిధ్యాలు వచ్చాయి. JPC 36 సమావేశాలు నిర్వహించింది" అని సొలిసిటర్ జనరల్ చెప్పారు.

అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం2025పై మధ్యంతర ఉపశమన ఉత్తర్వులు జారీ చేయాలంటే అందుకు బలమైన కారణాలను చూపాలని సుప్రీంకోర్టు మంగళవారం స్పష్టం చేసింది. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచనతోనే సవరణ చట్టంలో పలు నిబంధనలను రూపొందించారని కపిల్ సబల్ ఆరోపించారు. చట్టంలోని వివిధ సెక్షన్లపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ అభిషేక్ మను సింఘ్వితోపాటు వాదనలు వినిపించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం, 22.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## కాళేశ్వరం విచారణకు హాజరువుతా

విశాలభారతి,స్టేట్ బ్యూరో: కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు వంద శాతం హాజరవుతానని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అయితే ఇంత వరకు ఎలాంటి నోటీసులు తనకు అందలేదని ఆయన తెలిపారు. అయితే తనకు నోటీసులు పంపిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. తనకు నోటీసులు అందిన అనంతరం ఈ విషయాన్ని పార్టీలో చర్చించి.. అధిష్ఠానం నిర్ణయానికి అనుగుణంగా తాను ముందుకు వెళ్తానన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నీది.. నువ్వు ఎలాంటి విచారణ అయినా చేయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. గతంలో దేవరాయాంజాల్ భూముల విషయంలో కేసీఆర్ చేసిన తప్పే.. నేడు నువ్వు చేస్తున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ మండిపడ్డారు. నువ్వు మమల్ని బెదిరిస్తే భయపడమన్నారు. కేంద్రంలో తమ పార్టీనే అధికారంలో ఉందని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. నీ చిట్టా అంతా తమ చేతిలో ఉందన్నారు. నీ దిక్కుమాలిన చిల్లర గాళ్ళతో మాట్లాడిస్తే తాను వెనక్కి పోనంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. అయితే ఈ బ్యారేజీలోని పలు పిల్లర్లు 2023లో కుంగాయి. ఈ అంశం నాటి ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాస్త్రంగా మలుచుకుంది. 2024లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే.. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో ఈ బ్యారేజీ నిర్మాణంపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.



# స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి నివాళులు

**నర్సింహులపేట, విశాలభారతి:** మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనకుల రమేష్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని వారు పేర్కొన్నారు. దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని,దేశాన్ని టెక్నాలజీ రంగం వైపు తీసుకెళ్లిన ఆ ఘనత ఆయనకే దక్కిందన్నారు. భారతదేశానికి ప్రధాన మంత్రిగా ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధి గురించి వివరించారు..రాజీవ్ గాంధీ భారత దేశానికి ఎనలేని సేవలు చేసిన గొప్ప నాయకులని, బ్యాంకులను జాతీయం చేయించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందని అలాగే దేశంలో ఐటి రంగాన్ని ప్రవేశపెట్టింది రాజీవ్‌గాంధీ నని అలాగే ఈ దేశంలో పేద ప్రజలు ఉండొద్దనే ఉద్దేశంతో పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీ దేనని వారు అన్నారు. రాజీవ్‌గాంధీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొన్ని స్వార్ధ రాజకీయ శక్తులు పొట్టన పెట్టుకోవడం జరిగిందని అలాగే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్‌గాంధీ ఆశయాలు కొనసాగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఆలువల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, మండల యూత్ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, గుండాగాని వెంకన్న గౌడ్, పొన్నం శ్రీకాంత్, దాస్రు నాయక్, మండల నాయకులు రమేష్, దోమల యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న, నరేష్ గౌడ్, ఉప్పలయ్య యాదవ్, మల్లయ్య, మధుకర్ రెడ్డి, అవిలయ్య, రమేష్ ,వీరన్న, శ్రీనివాస్, రాజేష్, వెంకన్న, బిక్షం , కాంగ్రెస్ నాయకులు కాసయ్యాకయ్య స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు

- ఆర్ .కొత్తగూడెం ఎస్ సి కాలనీ వాసులు కష్టాలు వర్ణణాతీతం
- పట్టించుకోని పంచాయతీ సిబ్బంది
- నీటి మీద రాతలా అధికారుల తీరు



**మణుగూరు, విశాలభారతి:** తాగునీటి కోసం చర్ల మండలంలోని ఆర్ .కొత్తగూడెం గ్రామం ఎస్ సీ కాలనీ ప్రజలు రోడ్డెక్కారు. ఈ కాలనీలో గత పది రోజుల నుంచి తాగునీరు సరఫరా కాలేదంటూ గత వారం క్రితం రోడ్డుపై నిరసన చేపట్టారు. తాగునీటి సమస్యపై పలు మార్లు పంచాయితీ వారికి విన్నవించామని, అయినా పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయమే కూలి పనులకు వెళ్లే తాము తాగునీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాగునీటి కోసం కూలిపనులు వదిలేసి ఇంటి వద్ద ఉంటూ పక్క కాలనీలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ సిబ్బంది,నిరసన చేస్తున్న ప్రాంతానికి వచ్చి కాలనీ ప్రజలతో మాట్లాడారు. మిషన్ భగీరథ పైపుల పనులు చేస్తుండటం వల్ల సమస్య తలెత్తిందని, తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు నిరసన విరమించారు. కానీ మళ్ళీ అదే పరిస్థితి ఏర్పడిందని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మాటలు నీటి మీద రాతలాగే ఉన్నాయి అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నిత్యం ధర్నాలు, చేసినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఆర్ . కొత్తగూడెం ఎస్ సి కాలనీ వాసులు వేసవి వేళ తాగునీటి కోసం పడుతున్న కష్టాలు వర్ణణాతీతం. గంటల కొలదీ నిరీక్షిస్తే బిందెడు నీరు కూడా దొరకడం కష్టమేనని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. చేతి పంపుల్లో కూడా నీరు రావడం లేదని నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. వర్షాకాలంలో ఇబ్బందులు లేకపోయినా, వేసవి వచ్చిందంటే తమకు తాగునీటి వెతలు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులు, పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం లేకపోతోందని వాపోతున్నారు.



# తిరుమలగిరిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**తిరుమలగిరి, విశాలభారతి:** భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సభను బుధవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత ప్రధాని,భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు.ఇందిరా, రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశ సేవ కోసం, దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం తపిస్తూ శ్రమిస్తూ, భారతదేశం అభివృద్ధి పదంలో పయనించాలని కోరుకుంటున్న తరుణంలోనే వారు తీవ్రవాదుల చేతుల్లో తమ జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు.ఈ దేశం కోసం ఇందిరా గాంధీ తమ అంగరక్షకులకు చేతుల్లో ప్రాణాలను కోల్పోగా రాజీవ్ గాంధీ ఎల్ టి టి ఈ తీవ్రవాదుల చేతుల్లో హతమయ్యారని అన్నారు.ఈ దేశం ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని అన్నారు. అందుకు నిదర్శనం ఇందిరా రాజీవ్ గాంధీ లేని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్,పి ఎస్ సి ఎస్ చైర్మన్ పి చంద్రశేఖర్, తిరుమలగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంకేపల్లి కొండల్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకర జనార్ధన్, తుంగతుర్తి మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరు అంబేద్కర్ తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ వర్ధంతి సభ

- ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన వాజేడు కాంగ్రెస్ మండల కమిటీ

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో భారత ఏడవ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతి వేడుకలు నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ భారతదేశానికి ఆనాడు కంప్యూటర్ టెక్నాలజీ తీసుకొచ్చిన ఘనత మాజీ భారత ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీకి దక్కిందన్నారు. ప్రతి పేదవాడు మారుతి కార్లు తిరగాలని ఆకాంక్ష ఆయనలో ఉండేదని ఆసియా సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా వాజేడు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు సేవాదళ్ మండల అధ్యక్షులు రాణి మేకల రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌరయ్య, కాంగ్రెస్ నాయకులు చెన్నం ఎల్లయ్య ఎస్.కె ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.



# జలగం జనార్ధన్ పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు

**నూతనకల్, విశాలభారతి:** సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జననేత కామ్రేడ్ జలగం జనార్ధన్ (జన్ను) పీడిత ప్రజల ప్రియతమ నాయకుడని, ఆయన నేటి యువతరానికి ఆదర్శప్రాయుడని, ఆయన అడుగుజాడల్లో పయనించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. కామ్రేడ్ జలగం జనార్ధన్ నాలుగో వర్ధంతి సందర్భంగా గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం నందు నూతనకల్ లో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు భవనం పాటించారు. ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ జన్ను సార్ తన వ్యక్తిగత జీవితాన్ని వదిలిపెట్టుకొని ఈ వ్యవస్థ మారాలని , దున్నేవానికి భూమి కావాలని, భూస్వాముల, పెత్తందారుల విధానాలకు వ్యతిరేకంగా, 14 సంవత్సరాలు అజ్ఞాత జీవితాన్ని గడుపుతూ, అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ , జైలు జీవితాన్ని గడిపి, విప్లవ ఉద్యమానికి అంకితమై ప్రజా పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ, ప్రజా సంఘాలను బలోపేతం చేస్తూ విప్లవోద్యమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశాడని, అనేక అనారోగ్య సమస్యలు ఉన్న ప్రజలే తన ఎజెండాగా ముందుకు కొనసాగాడని, కరోనా లాక్డౌన్ కాలంలో కరోనాతో అమరత్వం చెందడం విప్లవ ఉద్యమానికి, ఆ కుటుంబానికి తీరని లోటని, ఆయన నమ్మిన రాజకీయాల కోసం చివరి శ్వాస వదిలే వరకు కొనసాగిన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పార్టీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి ముప్పాని సుదర్శన్ రెడ్డి, ఐఎఫ్ టి యు నాయకులు కూసు ఉప్పలయ్య, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# చెరుకూరు ధర్మవరం మధ్య రహదారి నిర్మించాలి

- భద్రాచలం ఎమ్మెల్యేకు వినతి పత్రం- కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని ధర్మవరం చెరుకూరు గ్రామాల మధ్య గల పంచాయతీరాజ్ రోడ్డు అటవీశాఖ అధికారుల అభ్యంతరాలతో సుమారు మూడు కిలో మీటర్ల మేర రోడ్డు నిలిచిపోయింది. దీనితో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆ రహదారి పూర్తిగా ధ్వంసం అవడంతో ప్రయాణికులు నిత్యం అష్ట కష్టాలు పడుతున్నారని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు చెరుకూరు చింతూరు ధర్మవరం పేరూరు గ్రామాల ప్రజలు ఆ రహదారికి వెంటనే అనుమతులు ఇప్పించి నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ బుధవారం వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రహదారి నిర్మాణ పనులు చేపట్టే విధంగా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు నల్లగాసి రమేష్ బంధం కృష్ణ నూకల రవి పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై రాజ్ కుమార్**

పినపాక, విశాలభారతి: ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని కొందరు నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజకుమార్ అన్నారు. బుధవారం పినపాక కేజీబీవీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం తదితర అంశాలపై ఉపాధ్యాయులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం మండల విద్యాశాఖ అధికారులు కొమరం నాగయ్య, జి. మంజుల, రెండు మండలాల రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తి మిస్సింగ్.. కేసు నమోదు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** పని కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన బుధవారం హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ తేజం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యాచారం మండలంలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన మల్కాపురం నరసింహ (50) కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నెల 7న పని మాట్లాడుకొని వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్ళాడు . సాయంత్రం అయిన తిరిగి రాలేదు.దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల , బంధువుల



ఇళ్ల వద్ద వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
22.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## తెలంగాణ మాదిగ విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షునిగా జోగు గణేష్



విశాలభారతి,ఓయూ: తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ హోదాల్లో పని చేస్తూ తెలంగాణ మాదిగ విద్యార్థుల కోసం అనేక ఉద్యమాలు చేసి అదేవిధంగా మాదిగ రిజర్వేషన్ల కోసం విద్యార్థి ఉద్యమ నాయకునిగా ఎన్నో కార్యక్రమాల్లో పాలుపంచుకొని మాదిగ విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షునిగా ఎన్నో ఉద్యమాలు చేసినటువంటి జోగు గణేష్ ని బుధవారం తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తున్న నియామక పత్రాన్ని అందజేశారు. తన మీద నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ ఉద్యమ రథసారధి పిడమర్తి. రవి కి జోగు గణేష్ కృతజ్ఞతలు చెప్పారు. పలువురు విద్యార్థులు గణేశ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# GENERAL NEWS



## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా డివిజన్ కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత అని, ఐటీ రంగ వృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. దేశానికి సుస్థిర పాలన అందించి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన దురదృష్టం అమలు చేసిన పథకాలు ఈరోజు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థను బలపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉషా మహిళా మండల అధ్యక్షురాలు బూరుగుల ప్రశాంతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి కంచర్ల వెంకట చారి,నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య జీనుగా సురేందర్ రెడ్డి, మేకల కుమార్, గుండాల నర్సయ్య,నర్మాటి గజానంద్, మెరుగు మల్లేశం గౌడ్, ముద్దం మహబూబ్ రెడ్డి,దొంగరి రేవతి,శీలం హరిత,వెలుగు మహేశ్వరి, తాటికాయల రాణి, అనిత, బోలగాని స్వర్ణ,గిరిధర్, పరశురాములు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ కు లేదు

- అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడిన ఎర్రబెల్లి
- అవినీతి చిట్టా విప్పుతాం జైలుకు పంపుతాం




తొర్రూరు, విశాలభారతి: నిస్వార్థంగా ప్రజా సేవ కోసం పాలకుర్తికి వచ్చిన ఝాన్సీ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు,బిల్లా సుధీర్ రెడ్డి లు అన్నారు.ఝాన్సీ రెడ్డి పై టిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి వారు మాట్లాడారు. ఎర్రబెల్లి రాజకీయ ప్రస్థానం మొత్తం డాక్టర్ రాజేందర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి దంపతుల సహకారంతోనే కొనసాగిందని ,ఆయన బరిలో ఉన్న ప్రతి ఎన్నికల్లో వారు ఆర్థిక సహాయం చేసిన మాట విస్మరించరానిదన్నారు.ఝాన్సీ రెడ్డి దంపతుల సహాయం పొంది వారిపైనే విషం చిమ్మడం సిగ్గుచేటన్నారు. డబ్బులు తీసుకున్నది నిజం కాదని దయాకర్ రావు నిరూపించగలడా అని ప్రశ్నించారు. సహాయం పొందినప్పుడు గుర్తుకురాని పౌరసత్వ విషయం ఇప్పుడు ఎందుకు లేవనెత్తుతున్నాడని ప్రశ్నించారు.పాలకుర్తి అభివృద్ధి ధ్యేయంగా చర్లపాలెం కోడలుగా ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లోకి అడుగు పెట్టారని,నిస్వార్థంగా సేవ చేస్తున్నారని తెలిపారు. పౌరసత్వాన్ని అడ్డుకున్న వారసత్వాన్ని ముందుకు తెచ్చి ఎర్రబెల్లికి ఓటమి రుచి చూపించారని తెలిపారు. నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తున్న ఝాన్సీ రెడ్డికి.. అవినీతి సామ్రాట్ దయాకర్ రావుకు స్పష్టమైన తేడా ఉందన్నారు.

రాజకీయాల్లోకి రాకముందు ఆయన ఆస్తులు ఇప్పుడున్న ఆస్తులు ఎంతో ప్రజలకు తెలుసునని, గుర్తురు గ్రామంలో 100 ఎకరాలు ఏ కష్టార్జితంతో సంపాదించావని దుయ్యబట్టారు. సమావేశంలో కాంగ్రెస్ రాయపర్తి మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మాజీ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మహిళా బ్లాక్ అధ్యక్షరాలు పింగిలి ఉష మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బోడుప్పల్ ,పీర్జాదిగూడలలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేడిపల్లిలోని సేజ్ స్కూల్లో అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. జంట మున్సిపల్ కార్పొరేషన్ ల నుండి హైడ్రాకి అనేక పిర్యాదులు చేశారు.పిర్యాదులలో భాగంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. పిర్యాదు దారులు ఇచ్చిన ప్లేస్ లను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ అండ్ టీం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్ లోని ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటిక కబ్జా స్థలాన్ని పరిశీలించిన రంగనాథ్. మరో మూడు, నాలుగు రోజులల్లో కబ్జాకు గురైన ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికల లోని అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని ముస్లిం, క్రిస్టియన్ లకు రంగనాథ్ హామీ ఇచ్చారు.




## రాజీవ్ గాంధీతోనే దేశంలో సాంకేతిక విప్లవం

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**పటాన్ చెరు,విశాలభారతి**




దేశానికి సాంకేతికతను తీసుకుని వచ్చి ప్రపంచంలో టెక్నాలజీ విప్లవంలో భారత్ ను నిలిపింది రాజీవ్ గాంధీనేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిన ఘనత మహనీయుడు రాజీవ్ గాంధీ సొంతమన్నారు.




## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

- లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే
- ఇబ్రహీంపట్నం మండలం,మున్సిపల్ లో 872 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** అక్రమాలకు ఎలాంటి తావు లేకుండా పారదర్శకంగా అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మంజూరి పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలం లోని 14 గ్రామాలు, మున్సిపాలిటీలోని 24 వార్డులలోని 872 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాలనలో పేద ప్రజలకు 20 వేల ఇండ్లు అందిస్తామని అన్నారు. లబ్ధిదారులకు నేటి నుంచే ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టాలని అన్నారు. లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు నాలుగు విడుతల వారీగా తమ బ్యాంక్ ఖాతాలో జమచేయడం జరుగుతుందని అన్నారు. అలాగే లబ్ధిదారులు నిర్మించే భూమి 66 గజాల లోపు నిర్మించాలని తెలిపారు. లబ్ధిదారుల ఇండ్లు నిర్మాణం చేపట్టిన క్రమంలో సగభాగం నిర్మించి తర్వాత మధ్యలో పూర్తిగా వదిలేస్తే వారు పది సంవత్సరాల వరకు అనర్హులుగా ఉంటారని, ఎవరైనా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టకపోతే వారి ప్లేస్ లో వేరే అర్హులకు అవకాశం ఇవ్వాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం మూడు నెలలలో పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణం పూర్తిగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఆధ్వర్యంలో, అధికారుల పర్యవేక్షణ లో జరుగుతుంది. ఇందులో ఎవరికైనా ఇబ్బందులు ఎదురైతే తమకు నేరుగా కాల్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.పి నాయక్, మున్సిపాలిటీ కమీషనర్ రవీంద్ర సాగర్, ఇంచార్జ్ ఎంపీడీఓ జంగయ్య, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసి శేఖర్ గౌడ్ (మామ), రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంకాల దాసు, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, మండల అధ్యక్షులు జడలా రవీందర్ రెడ్డి, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించాలి

- జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు

**కోదాడ, విశాలభారతి:** భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని అన్నారు. పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని రాజీవ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు పార సీతయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, సిహెచ్ శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు గంధం యాదగిరి, మదర్, సత్యనారాయణ, ఈదుల కృష్ణయ్య, కాంపాటి శ్రీను, బాగ్దాద్, భాజాన్, పంది తిరపయ్య, బసవయ్య, సైదా నాయక్, అలీ భాయ్,ముస్తఫా, సంజీవ్, వీరబాబు, యాకూబ్, పాల్గొన్నారు.

## లక్ష్మీ దీప్తికి గణితంలో పీహెచ్డీ

**పటాన్ చెరు,విశాలభారతి**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని వెంకట లక్ష్మీ దీప్తి వి.డాక్టరేట్ కు అర్హత సాధించారు. నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యల గణిత నమూనా, విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన అనువర్తిత గణితం, ద్రవ డైనమిక్స్ రంగానికి గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. 4వఆర్డర్ రంజ్‌కుట్టా పద్ధతి, షూటింగ్ టెక్నిక్ తో మ్యాట్ ల్యాబ్, మాథమెటికాలోని సిమ్యులేషన్ల ద్వారా ఆమె కనుగొన్న విషయాలు, ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో వినియోగించేందుకు గాను విలువైన అంతర్దృష్టులను అందిస్తాయన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, ఆమె ఆరు పరిశోధనా పత్రాలను ప్రముఖ జర్నల్లలో ప్రచురించినట్టు తెలియజేశారు. డాక్టర్ లక్ష్మీ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ లక్ష్మీదీప్తి సాధించిన విజయం, అధికప్రభావ పరిశోధనలను ప్రోత్సహించడంలో, సైన్స్, ఆవిష్కరణలలో భవిష్యత్తు నాయకులను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.



## డిజిటల్ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు**

సూర్యాపేట, విశాలభారతి: భారతదేశంలో నేటి డిజిటల్ అభివృద్ధికి ఆద్యుడు మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. నేడు భారతదేశ ప్రజలు అనుభవిస్తున్న అభివృద్ధి పలాల కల్పనకు రాజీవ్ గాంధీ కృషి కారణమన్నారు. రాష్ట్రంలో రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని, ప్రతి ఒక్క పేదవాడికి అభివృద్ధి పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహీం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత సాధించాలని, దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన కుటుంబం గాంధీ కుటుంబమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలి, కాంగ్రెస్ నాయకులు ఆయుబ్ఖాన్, ఆలేటి మాణిక్యం , నాగుల వాసు, మన్నెం మల్లేష్ , మురళి , చికూరి వెంకన్న ,గొట్టిపర్తి ప్రసాద్ , నాంపల్లి వేణు , పవన్ , సిరాజ్ ,సైదులు పాల్గొన్నారు.



## విప్లవోద్యమ అగ్ర శిఖరం కామ్రేడ్ జెన్ను భాయ్

- **సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు**

**కోదాడ, విశాలభారతి:** రాజ్యం, శత్రుదాడులను ఎదుర్కొంటూనే అంతర్గతంగా అనారోగ్య సమస్యలతో ఒక యుద్ధమే చేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లా విప్లవోద్యమానికి అగ్రభాగాన ఉంచిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ జెన్ను సార్(జలగం జనార్ధన్) అని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు, గ్రామ శాఖ కార్యదర్శి డి రవి అన్నారు. మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ జెన్ను (జలగం జనార్ధన్) నాలుగో వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు, గ్రామ శాఖ కార్యదర్శి డి రవి లు మాట్లాడుతూ జలగం జనార్ధన్ పేద ప్రజల పక్షాన పోరాడి అండదండగా నిలిచిన వ్యక్తి అని అన్నారు. పార్టీ కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ విప్లవోద్యమాన్ని ముందుకు నడిపిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తను అనారోగ్యంతో బాధపడుతూ విప్లవ ఉద్యమాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విస్తరింప చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన వారు జెన్ను సార్. అనారోగ్య బాధలను తనలోనే దాచుకొని కార్యకర్తల ఎదుట చాలా చురుకుగా, ముసిముసి నవ్వులతో ఉత్సాహంగా మాట్లాడేవాడు. గ్రామంలో విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తగా చదువు లేని జీతగాళ్లకు రాత్రి బడులు పెట్టి చదువు నేర్పాడు. దీన్ని జీర్ణించుకోలేని భూస్వాములు, పటేళ్లు, పెత్తందారులు జరిపిన అనేక అవమానాలకు, దాడులకు గురయ్యాడు. చివరికి తనకు ఆధారంగా ఉన్న పూరి గుడిసెను సైతం తగలపెట్టారు. ఈ దాడులకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనలో క్రియాశీలకంగా పాల్గొన్నాడు. దానితో శత్రువు అతనిని హతమార్చాలని అనేక కుట్రలు, కుతంత్రాలు కొనసాగిన వీటిని తిప్పి కొట్టడానికి వృత్తి విప్లవకారుడుగా భాగస్వామ్యం కావడం ఒక్కటే మార్గంగా భావించి 1982లో పూర్తి కాలం కార్యకర్తగా విప్లవోద్యమంలో అడుగు పెట్టాడు అని అన్నారు. విప్లవోద్యమంలోకి అడుగుపెట్టిన జానకి రాములు కు పార్టీ పెట్టిన పేరు జనార్ధన్, ప్రజలు పిలిచే పేరు జెన్ను భాయ్, మేధావులు, విద్యార్థులు జెన్ను సార్ అని పిలిచేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు యల్లావుల సైదులు, గ్రామ నాయకులు దరవత్ సైదా, వీరబోయిన బాలయ్య, వట్టేపు కోటయ్య, పొన్నం బ్రహ్మం, శివ, కోటయ్య, నాగరాజు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల నవీన్, మాశేటి అంజయ్య, శ్రీరాములు, పివైఎల్ నాయకులు వల్లపుదాసు నరేష్, మేకల కనకరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



బుధవారం మునుగోడు నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలలో పులిపలుపుల కొరటికల్ గూడపూర్ ఇప్పర్తి జరిగిన పలు వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మునుగోడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మల్లాపూర్ లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

నాచారం, విశాలభారతి:మల్లాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కప్పర సాయి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్,నసుయ్ బీసీ ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# అక్రమ నిర్మాణదారులను చూస్తే జంకుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

- **అక్రమ షెడ్ కి అక్షరాల 1లక్ష రూపాయలా..?**
- **డబ్బులు ఇచ్చుకో నిర్మాణం చేసుకో.**
- **నోటీసులతో కాలయాపన.**
- **నేను గిల్లినట్టు చేస్తా... నువ్వు ఏడ్చినట్టు చెయ్.**
- **అక్రమ నిర్మాణదారులపై టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు.**



గడ్డి అన్నారు డివిజన్ పటేల్ నగర్ రోడ్ నెంబర్ 2 లో అక్రమ కమర్షియల్ నిర్మాణం.


ఎల్బీనగర్, విశాలభారతి: ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పరిధిలో సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులను చూసి జంపుతున్నారని వినికిడి ఎల్బీనగర్ లో గుసగుసలు వినపడుతున్నాయి. విషయంలోకి వెళ్తే సరూర్నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ పరిధిలో పలు అక్రమ నిర్మాణాలు భారీ ఎత్తున జరుగుతున్నప్పటికీ తూతూ మంత్రంగా నోటీసులు ఇవ్వడం తప్ప ఆక్రమణలవైపు తొంగి చూడకపోవడం పలు విమర్శలకు తావుతీస్తున్నాయి. కేవలం అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే తప్ప తమరి సర్కిల్ పరిధిలో పరిశీలించి ఏ ఒక్క అక్రమ నిర్మాణం కూల్చివేతలు జరగక సుమారు సంవత్సరం కాలం అయితుందని పలువురు ఫిర్యాదుదారులు అంటున్నారు. కేవలం అక్రమాలపై ఎవరైనా ఫిర్యాదులు ఇస్తే తప్ప నోటీసులు ఇస్తూ కాలయాపన చేస్తున్నారు తప్ప అట్టి అక్రమ నిర్మాణాలని గతంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్లో పలు అక్రమ నిర్మాణాలను సీజ్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే, కానీ అదే కోవాలో సీజ్ చేసే అధికారాలు ఉన్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, కొత్తపేట డివిజన్ లో పనులు పూర్తి కావొస్తున్న ఓ అక్రమ నిర్మాణదారుల నుండి సుమారు 1 లక్ష రూపాయలు తీసుకున్నట్టు విశ్వాసనీయ సమాచారం, దాంతో సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ అధికారులపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. గతంలో పలు అక్రమ నిర్మాణాలపై కథనాలు రాసినప్పటికీ వాటిపై సరూర్నగర్ డిప్యూటీ కమిషనర్,టౌన్ ప్లానింగ్ ఏసిపి లు ఎలాంటి ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.

**గాఢ నిద్రలో విజిలెన్స్, ఏసీబీ అధికారులు.**

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ యొక్క అక్రమ నిర్మాణదారులకు ఏ విధంగా పనులు చక చక త్వరగా నిర్మించుకొని తెల్ల రంగు వేసుకుంటే ఎవరు మీ జోలికి రారా అనే ఉచిత సలహాలు కూడా ఇస్తున్నట్టు అక్రమ నిర్మాణదారులే పలువురితో అన్నట్టు విశ్వనీయ సమాచారం. కానీ అట్టి అక్రమ నిర్మాణదారులు సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ అధికారులను గుడి వెనుక నా స్వామి దర్శనం చేసుకున్న తర్వాతనే తమ నిర్మాణాలు చేసుకుంటున్న, కొందరు అధికారులకు అమ్యామ్యాలు ఇచ్చిపుచ్చుకోవడాలు జరుగుతున్న స్టేట్ విజిలెన్స్ అధికారులు గానీ, ఏసీబీ అధికారులు గాని నిఘా పెట్టకపోగా ఆఫీసు చుట్టుపట్ల గాని కనీసం నిఘా పెట్టకపోవడంతో అధికారులు ఆడింది ఆటగా,పాడింది పాటగా సాగిపోతుందని నిఘా వ్యవస్థ అధికారులు ఘూడ నిద్రలో ఉన్నారని పలువురు ప్రజా సంఘ నాయకులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారు.

# కుంట్లూరు గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం

- **ముగ్గురు యువకులు మృతి**
- **రాత్రి ఫంక్షన్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం**
- **కుంట్లూరు గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి**





పెద్ద అంబర్పేట్, విశాలభారతి: నగర శివారులోని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు గ్రామంలో బుధవారం ఉదయం సుమారు 7 నుండి 8 గంటల సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కుంట్లూరు గ్రామంలోని నారాయణ ఐఐటి బాసర కాలేజీ దగ్గరలో పసుమాముల గ్రామం వైపు నుంచి కుంట్లూరు వైపు వస్తున్నటువంటి స్కోడా కారు అలాగే కుంట్లూరు నుండి పసుమాముల వైపు అతివేగంతో వస్తున్నటువంటి డీసీఎంను మూలమలుపు వద్ద అతివేగంతో ఎదురెదురుగా ఢీకొన్నాయి, ఈ ప్రమాదంలో కారు నందు ప్రయాణిస్తున్న కుంట్లూరు గ్రామానికి చెందిన పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు చంద్రసేన రెడ్డి( 24) చెంచు జంగారెడ్డి కుమారుడు త్రినాద్ రెడ్డి (24) చెంచు శ్రీనివాస్ రెడ్డి కుమారుడు వర్షిత్ రెడ్డి( 23 ) లు ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారని కారులో ఇరుక్కున్న వారి మృతదేహాలను స్థానికులు చేసిన సహాయంతో మృతదేహాలను బయటకి తీయడం జరిగిందని అదే కారులో ఉన్నటువంటి మరో వ్యక్తి అలిమేటి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు పవన్ కళ్యాణ్ రెడ్డి కి తీవ్రంగా గాయాలు కావడంతో హయత్ నగర్ లోని సన్రైజ్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

**మంగళవారం రాత్రి ఫంక్షన్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం..**

కుంట్లూరు గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు మంగళవారం రాత్రి పెద్ద అంబర్పేటలో ఫంక్షన్ కు హాజరై రాత్రి నారపల్లిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో బస చేసి తిరిగి తమ గ్రామం కుంట్లూర్ కు వస్తుండగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు, తమ నివాసాలకు కూతవేటు దూరంలో ఉండగానే ఇలా రోడ్డు ప్రమాదం జరగడంపై స్థానికులు ఇలా రోడ్డు ప్రమాదం జరగడం చాలా దారుణమని స్థానికులు తెలిపారు

**కుంట్లూరు గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.**

కుంట్లూరు గ్రామంలో ఈ ఘోర ప్రమాదంలో మృతి చెందినటువంటి ముగ్గురు యువకులు వారి తల్లిదండ్రులకు ఒక్కొక్క కుమారులే కావడంతో కుటుంబ సభ్యులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలో ఉన్నటువంటి గ్యాస్ పెట్రోల్ బంక్ లోని సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి స్థానికుల సమాచారంతో హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్లిన హయత్ నగర్ పోలీసులు ముగ్గురు యువకుల మృతదేహాలను ఉస్మానియా హాస్పిటల్ కు తరలించినట్లు సిఐ నాగరాజు గౌడ్ తెలిపారు, ఘటన గల కారణాలను తెలుసుకునేందుకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
22.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు .

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్షలకు అనుమతిస్తారు. మార్చిలో నిర్వహించిన వార్షిక పరీక్షల్లోను ఐదు నిమిషాల సడలింపునిచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లోను ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్షకు అనుమతిస్తామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి క్రిష్ణ ఆదిత్య తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహిస్తారు. ఉదయం 9.05 గంటలు, మధ్యాహ్నం 2.35 గంటల తర్వాత వచ్చిన వారిని పరీక్షకు అస్సలు అనుమతించరు. అయితే గురువారం ప్రారంభమైన పరీక్షలు ఈ నెల 29తో ముగుస్తాయి. ఈ సారి 4.2లక్షల విద్యార్థులు పరీక్షలు రాయనుండగా, రాష్ట్రవ్యాప్తంగా 892 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసినట్లు బోర్డు కార్యదర్శి క్రిష్ణ ఆదిత్య వెల్లడించారు.



# ఆకునూరు గ్రామంలో నిరసన సెగ

- **అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలి.**

**సైదాపూర్ ,విశాలభారతి:**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లోని ఆకునూర్ గ్రామంలో రహదారిపై బైటయించి నిరసన తెలిపిన గ్రామస్థులు వారు మాట్లాడుతూ భూమి ఉండి ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాలకి ఇండ్లు రావడం ఏమిటని ప్రశ్నించడం జరిగింది మాకు ఎటువంటి భూమి లేదు ఆర్థికంగా కూడా లేనివారము ఉండడానికి సరైన ఇండ్లుకూడా లేవు ఇల్లు లేక కమిటీ హాల్లో జీవనం కొనసాగిస్తున్నాం మాకు ఇల్లు జాగా ఉండి కూడా గతంలో ఎమ్మార్వో అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో నా పేర్లు వచ్చాయి కానీ మా పేర్లను తొలగించి అన అర్హులకు వచ్చాయి మా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదు కాంగ్రెస్ పార్టీకి సంబందించిన కొంతమందికి వచ్చాయిా నిరుపేద కుటుంబానికి చెందిన ఒంటరి మహిళా అయినకూడా ఇందిరమ్మ ఇల్లు రాలేదు మరొమారు పూర్తి విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన విదంగా నిరుపేద కుటుంబాలకి ముందుగా వచ్చేలా చూడాలని ఆకునూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సమస్యేలపై వెంటనే స్పందించి అనర్హులని తొలగించి నిరుపేదలమైన మాకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని ఆవేదన వెక్తం చేసారు ఈ కార్యక్రమంలో మ్యాదార జ్యోతి. మ్యాదార శ్రీనివాస్' దుబ్బ రజిత. బత్తుల లక్ష్మి. దుబ్బ నర్సయ్య. కేంసారపు లక్ష్మి. అంబాలా మహేశ్వరీ. అంబాలా వెంకటి. అరపెల్లి జ్యోతి. సత్రవేణి వెంకవ్వ. తూటి పద్మ. జెల్ల కుమారస్వామి. ఉమా. జెల్ల నాగరాజు లు ఉన్నారు.

# ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన (తమలపాకుల పూజ)

**సూర్యాపేట,విశాలభారతి:**
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా నాల్గవ రోజు బుధవారం వేద పండితులు ధరూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష నాగవల్లి దళార్చన (తమలపాకులతో ) నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయస్వామి వారికి తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. స్వామి వారికి 11 పర్యాయాలు వేద పండితులు సామూహిక శ్రీరామ సహస్ర నామాలు పటిస్తూ లక్ష తమలపాకులతో స్వామికి పూజలు చేశారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా గురువారం ఐదవ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి భానుపురి హనుమాన్ చాలీసా భక్త బృందం, హనుమత్ దీక్ష భక్త బృందం, హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందంచే 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆరగింపు, మంగళా శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు, ధరూరి సంతోష్ కుమార్ ఆచార్యులు, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తొనుకునూరి వెంకటేశ్వర్లు, గజ్జి కృష్ణయ్య, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, శ్రీరంగం రాము,కొత్త రజిని, పబ్బా ప్రమీల,నోముల విమల, కక్కిరేణి పద్మ, పబ్బా జయప్రద,పోతుగంటి సునీత,పబ్బా సంధ్య, తెడ్ల పల్లవి, బచ్చు నీరజ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.







# కొండగట్టుకు బయలుదేరిన హనుమాన్ స్వాములు

**సైదాపూర్ ,విశాలభారతి:**
సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామంలో హనుమాన్ స్వాములు 41 రోజులు 21 రోజులు, 11 రోజులు దీక్ష పూర్తి అయిన సందర్భంగా, బుధవారం ఉదయం ఇరుముడి కట్టుకొని, సాయంత్రం ఐదు గంటలకు హనుమాన్ గుడి నుండి హనుమాన్ స్వాములు చౌరస్తా వరకు, కాలినడకన, ఇరుముడి ఎత్తుకొని, గురు స్వాముల, కన్నె స్వాములు, స్వాములందరూ,అంగరంగ వైభవంగా, భజన పాటలతో, సంతోష సంబరాలతో, శ్రీరామ, హనుమ స్మరణతో, జైశ్రీరామ్, జై హనుమాన్ అంటూ భక్తి పరవశంలో హనుమాన్ పాటలు పాడుతూ, వాహనాలకు పూజ చేసి, గ్రామ దేవతలకు, కులదేవతలకు, కుటుంబ సభ్యుల సమేతంగా కొబ్బరికాయలు కొట్టి, శ్రీ హనుమాన్ అంటూ భజన పాటలతో హనుమాన్ స్వాములందరూ మాల విరమణకు, వేములవాడ, కొండగట్టు బయల్దేరారు. మాలవిరమణ బయలుదేరిన స్వాములలో పెరుమాండ్ల రాజబాబు 25వ గురు స్వామి పెరుమాండ్ల భరద్వాజ 22వ కాశపాక సురేష్ 14వ కాశపాక అజయ్ 6వ సముద్రాల అస్రాంజయ 6వ, పెరుమాండ్ల ఆదిత్య 5వ మీరగొని శివమణి 5వ పెరుమాండ్ల శివమణి,వీరగోని కార్తీక్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రనగర్ పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభ

- **సంఘంలో 122 మంది సభ్యులు**
- **18సం"నుండి 24లక్షల పొదుపు సంఘం ఆదాయం.**
- **పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దాసారపు రాజమౌళి.**
- **ఉపాధ్యక్షులు మిట్టపల్లి పవన్..**



**ఎల్కతుర్తి,విశాలభారతి:**
ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ గ్రామంలో పురుషుల పొదుపు సంఘం 18వ వార్షిక మహాసభను సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు సభనంతరం ఇంద్రనగర్ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా, దాసారపు రాజమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి పవన్ పాలకవర్గ సభ్యులుగా తాడూరి కుమారస్వామి, కడారి మురళి, అంబాల రాజు, కడారి ఎల్లయ్య, అంబాల రమేష్, మిట్టపల్లి దినేష్, కడారి అనిల్, కడారి సుధాకర్, సాతూరి సురేష్, ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు, దేవాకరి కిష్టయ్య, సంఘ ఎన్నికల అధికారి కంచర్ల కిష్టయ్య సమితి గణకులు పోలు పూర్ణచందర్ సంఘ గణకుడు కోరే రవి గొర్రె అశోక్ రత్నాకర్ రెడ్డి అల్లి కిరణ్ రాజు సంఘసభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



# అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్న ఎల్కతుర్తి ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్..

**విశాలభారతి,ఎల్కతుర్తి:**
ఎల్కతుర్తి మండలం పెంచికల్పేట్ చెక్ పోస్ట్ వద్ద పశువులను తరలిస్తున్న టాటా ఏసీ వెహికల్ నంబర్ TS 02 UC 17 83 నంబర్ గల వెహికల్ ను అనుమానంస్పదంగా వెహికల్ ను అడ్డగించి తనిఖీ చేయగా డ్రైవర్ గొల్ల శ్రీకాంత్ వయసు 30 సంవత్సరాలు సన్నాఫ్ రాజయ్య యాదవ సామాజిక వర్గానికి చెందిన ఆరెపల్లి గ్రామానికి చెందిన హుస్నాబాద్ మండలం జిల్లా సిద్దిపేట్ వాసిని వెహికల్ లో పశువులను తరలిస్తుండగా సుందరగిరి విలేజ్ చిగురు మామిడి మండల్ కరీంనగర్ జిల్లా డిస్టిక్ టు వరంగల్ కు పశువులను వధించేందుకు తరలిస్తున్నారు ఎలాంటి ఆధారాలు లేకుండా రైతు లేకుండా తరలిస్తుండగా రక్షించిన 2 ఆవులు 1 దూడను సురక్షితంగా పశువులను పట్టుకొని వీరిపై కేసు నమోదు చేసి చింతగట్టులోని మహర్షి గోశాలకు పశువులను ఎస్సై ప్రవీణ్ కుమార్ తరలించారు. ఈ తనిఖీ లో ట్రైనీ ఎస్సై సుజిత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది వెటర్నరీ డాక్టర్ దీపికా రెడ్డి పాల్గొన్నారు



# తిమ్మాపూర్ లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర..

**- నిర్వహించిన హనుమాన్ మాలధారణ స్వాములు**

**ఎల్కతుర్తి,విశాలభారతి:**
ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ మాల ధారణ స్వాములంతా స్వామివారి చిత్రపటంతో డీజె చంపుల్లతో వాడ వాడ తిరగగా భక్తులంతా ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు చేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములు మాట్లాడుతూ. గత సంవత్సరం కూడా ఇలాగే హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించామని స్వామివారి ఆశీస్సులు ఎప్పుడూ గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామంలో శోభయాత్ర నిర్వహించామని తెలిపారు.



# తెలంగాణలో భారీ వర్షాలు

**తరువాయి భాగం**
ఉపరితలం ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో పలుచోట్ల ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ఇప్పటికే ప్రకటించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్, విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని ఆయన అధికారులకు కీలక సూచనలు చేశారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. వర్షాల ప్రభావంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో వర్షంతో పాటు ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఇవాళ పలుచోట్ల పిడుగులు పడిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మహబూబ్నగర్ జిల్లాలో పిడుగుపాటుతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. కొత్తగూడ మడలం ఓటాయి వద్ద పిడుగుపాటుతో గొర్రెల కాపరి మృతి చెందారు. గూడురు మండలం గుండెంగ వద్ద పిడుగుపడి మహిళ మృతి చెందింది. నల్గొండ మండలం అప్పాజీ పేట వద్ద బావి వద్ద తోటలో పనిచేస్తుండగా పిడుగుపడి మహిళ మృతి చెందారు.

# సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీస్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కాగా.. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు.
ఈ క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





## వర్ పేజ్‌పై శ్రీలీల కవ్వింపులు

తెలుగు సినిమా ఇండస్ట్రీలో 'పెళ్లి సందడి' సినిమాతో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగు మూలాలు ఉన్న తెలుగు అమ్మాయి కావడంతో శ్రీలీలకు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు రాకపోవచ్చు అని అంతా అనుకున్నారు. కానీ శ్రీలీల తెలుగు అమ్మాయి అయినప్పటికీ పుట్టి పెరిగింది ఎక్కువ శాతం బయట రాష్ట్రాల్లో కనుక లక్కీగా ఆమెకు తెలుగు అమ్మాయి అనే ముద్ర పడలేదు. దాంతో టాలీవుడ్‌లో టాప్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కుతున్నాయి. గత ఏడాది ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పరచినా శ్రీలీలకు క్రేజ్ పెరిగింది.ధమాకా విజయంతో శ్రీలీల చాలా సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఏకంగా అర డజను సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికి ఇప్పుడు కూడా శ్రీలీల చేతిలో ఏకంగా మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ఇటీవల కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్‌ను సొంతం చేసుకుంది. సినిమాలతో చాలా బిజీగా ఉండే శ్రీలీల మోడలింగ్ పై ఆసక్తితో ఫోటో షూట్స్‌తో సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌కి ఫుల్ కిక్ ఇస్తూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ ఎల్లి కవర్ పేజ్ పై ఎక్కింది. ఎల్లి మే 2025 ఎడిషన్ కవర్ పేజీ పై శ్రీలీల చాలా అందంగా కనిపిస్తుంది. కవర్ కి అందం తెచ్చిందని, ఎంతో మంది హీరోయిన్స్ కవర్ ఫోజ్‌లు ఇచ్చినా శ్రీలీల ఫోటోలు చాలా స్పెషల్ అన్నట్లుగా టాక్ వినిపిస్తుంది. ఎల్లో డ్రెస్‌లో కవ్వించే విధంగా చూస్తూ సింపుల్ అండ్ స్వీట్ మేకోవర్‌తో భలే ఉంది అంటూ శ్రీలీల కవర్ స్టిల్‌ను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. అందమైన శ్రీలీల ఈ కవర్ ఫోటోలో మరింత అందంగా కనిపిస్తోంది అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. డాక్టర్ చదివిన శ్రీలీల తల్లి బెంగళూరులో గైనకాలజిస్ట్ అనే విషయం తెల్సిందే. తల్లి ఆదర్శంగా శ్రీలీల డాక్టర్ కావాలని అనుకుంది. కానీ అనూహ్యంగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకున్నప్పటికీ తన వైద్య విద్యను మధ్యలో వదిలి వేయకుండా పూర్తి చేసింది. హీరోయిన్‌గా బిజీగా ఉన్న సమయంలోనే శ్రీలీల ఎంబీబీఎస్ పరీక్షలు పూర్తి చేసింది. పుష్ప 2 సినిమాలో శ్రీలీల చేసిన ఐటెం సాంగ్ పాన్ ఇండియా రేంజ్‌లో సూపర్ హిట్ అయింది. కిస్సిక్ అంటూ సాగే శ్రీలీల ఐటెం సాంగ్‌కి మంచి స్పందన దక్కింది. ప్రస్తుతం ఈమె తమిళ్‌లో చేస్తున్న పరాశక్తిపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆ సినిమాలో శివ కార్తికేయన్‌కి జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. హిందీలో హౌస్ ఫుల్ 5 లో కీలక పాత్రలో కనిపించబోతుంది. పుష్ప 2 సినిమాలో ఐటెం సాంగ్ చేసి సూపర్ హిట్ అయిన కారణంగానే శ్రీలీల ఒక్కసారిగా టాప్ స్టార్‌గా, పాన్ ఇండియా స్టార్‌గా మారి వరుసగా పెద్ద సినిమాల్లో, ఇతర భాషల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటూ ఉంది. తెలుగులో ఈమె త్వరలో మాస్ జాతర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది.



## కేతికా పాప.. ట్రాక్ లోకి వచ్చినట్లేనా

కేతికా శర్మ టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోంది. 2016లో 'రొమాంటిక్' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, తన గ్లామర్, నటనతో అభిమానులను ఆకర్షించింది. 'రంగ రంగ వైభవంగా', 'లక్ష్య' సినిమాల్లో కూడా నటించినప్పటికీ, ఆమె కెరీర్ ఊహించిన స్థాయిలో ఊపందుకోలేదు. చాలా కాలంగా స్టార్ హీరోయిన్ గా క్రేజ్ ఆదుకోవాలని చూస్తున్న కేతికాకు సరైన అవకాశాలు రాక, కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొంది. అయితే, ఇటీవల ఆమె కెరీర్‌లో కొత్త మలుపు చోటుచేసుకుంది.కేతికా నటించిన 'సింగిల్' సినిమా మే 9 విడుదలై బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకుంది. శ్రీ విష్ణు సరసన నటించిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో ఆమె నటన, గ్లామర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సినిమా రూ. 25 కోట్ల గ్రాస్‌తో రెండో వారంలోనూ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఈ సక్సెస్‌తో కేతికా మరోసారి దర్శక నిర్మాతల దృష్టిని ఆకర్షించింది, ఆమె కెరీర్‌లో కొత్త ఊపిరి లభించినట్లు కనిపిస్తోంది. లేటెస్ట్ గా కేతికాకు మాస్ మహారాజ్ రవితేజ నటిస్తున్న నెక్స్ట్ సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం దక్కింది. 'అనార్కలి' టైటిల్‌తో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కేతికా తో పాటు మరో హీరోయిన్ కూడా రవితేజ సరసన నటించనున్నట్లు టాక్. సినిమాను కిషోర్ తిరుమల డైరెక్ట్ చేయనున్నాడు. ఈ అవకాశం కేతికా కెరీర్‌లో కీలక మలుపుగా మారనుందని అంటున్నారు. రవితేజతో సినిమా అవకాశం దక్కడం కేతికాకు టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించే అవకాశాన్ని తెచ్చిపెట్టింది. ఈ సినిమా షూటింగ్ జూన్ లో మొదలవనుంది, అలాగే చిత్రంలో కేతికా పాత్ర స్టైలిష్ లుక్‌తో ఆకర్షణీయంగా ఉంటుందని టాక్. ఈ సినిమా కోసం ఆమె ఇప్పటికే సన్నాహాలు మొదలుపెట్టింది, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆమె కసిగా ఉన్నట్లు సమాచారం. 'సింగిల్' సినిమా సక్సెస్ తర్వాత కేతికా కాన్ఫిడెన్స్ రెట్టింపు అయింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడటంతో, వరుస అవకాశాలు వస్తున్నాయి. రవితేజ సరసన నటించే అవకాశం ఆమె కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. మొత్తంగా, కేతికా శర్మ కెరీర్ ఇప్పుడు సరైన ట్రాక్‌లోకి వచ్చినట్లు కనిపిస్తోంది. ఇక రాబోయే సినిమాలు బాక్సాఫీస్ వద్ద అమ్మడికి ఎలాంటి ఫలితాలను ఇస్తాయో చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.